# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 41 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం • 29, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జూనియర్ కాలేజీల్లో తాత్కాలిక పోస్టులకు అనుమతి

హైదరాబాద్,ఆగస్ట్28(నమస్తే ఉదయం): జూనియర్ కాలేజీల్లో 2,280 తాత్కాలిక ఉద్యోగాల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జూనియర్ కళాశాలల్లో 1654 అతిథి, 449 కాంట్రాక్టు, 96 పార్ట్ టైమ్, 78 అవుట్ సోర్సింగ్, 3 మినిమమ్ టైమ్ స్కేల్ అధ్యాపకుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు కాలేజీల్లో బోధించేందుకు ఇంటర్ కమిషనరేట్ ఈ తాత్కాలిక నియామకాలు చేపట్టనుంది.



## వరంగల్‌లో గవర్నర్ పర్యటన

**ములుగు జిల్లాలో గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటన**




వరంగల్,ఆగస్ట్28(నమస్తే ఉదయం): గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. తొలుత ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. రామప్ప, కోట గుళ్లను సందర్శిం చారు. లక్నవరం సరస్సును సందర్శించి, బోటు షికారులో తిరిగారు. అంతకుముందు మంత్రలు సీతక్క, పొంగులేటి నాయకులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే ములుగు జిల్లాలో ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసు కుంటానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా గోవిందరావుపేట మండలం బుస్సాపురం గ్రామంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరానికి చేరుకొని ఆయన బస చేశారు. బుధవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి సరస్సులో గవర్నర్ స్పీడ్ బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలను తలకించారు. తాను ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి

మిగతా.. 2లో



**శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద..**

## మూడు గేట్లు ఎత్తివేత

అచ్చంపేట,ఆగస్టు28(నమస్తే ఉదయం): ఎగువన ఉన్న కర్ణాటక రాష్టంలో భారీగా కురుస్తున్న కారణంగా ఎగువన జూరాల ప్రాజెక్టు నుండి వరద జలాలు శ్రీశైలం ప్రాజెక్టుకు లక్షకు పైగా క్యూసెక్కుల వచ్చి చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు వరద జలాలను అంచనా వేస్తూ బుధవారం ప్రాజెక్టు 3 గేట్లు 10 అడుగులు పైకి ఎత్తి దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు లక్షకు క్యూసెక్కుల పైగా నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు 2.26 లక్షల క్యూసెక్కులు, జూరాల విద్యుత్ ఉత్పత్తి ద్వారా 25, 539 వేల క్యూసెక్కులు, సుంకేసుల ప్రాజెక్టు నుండి 1368 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైలం ప్రాజెక్టుకు 1.60,218 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా ప్రాజెక్టు మూడు క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర పైకి ఎత్తి దిగివల నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు 84,087 వేల క్యూసెక్కులు వస్తున్నాయి. తెలంగాణ జెన్కో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 37,882 వేల క్యూసెక్కులు ఏపీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 30,925 వేల క్యూసెక్కులు మొత్తంగా 1.50 వేల క్యూసెక్కుల వరద నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు చేరుకుంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు 885 అడుగులు, 215. 807 టీఎంసీల సామర్థ్యం ఉండగా ప్రస్తుతం ప్రాజెక్టులో 884.90 అడుగులకు చేరుకోగా, 215.3263 టీఎంసీల సామర్థ్యానికి చేరుకుంది.

**రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా**

# అలైన్‌మెంట్ ఉండాలి



- రేడియల్ రోడ్లకు భూ సమీకరణ వేగవంతం చేయండి
- డ్రై పోర్ట్.. బందరు-కాకినాడ పోర్టుల అనుసంధానంపై అధ్యయనం చేయండి
- అటవీ ప్రాంతాల్లో నైట్ సఫారీలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు28(నమస్తే ఉదయం): రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు.

జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పు లకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలని... అది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు.

**సానుభూతితో వ్యవహరించండి..**

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడి యల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షి ంచారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందు గానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు,

మిగతా.. 2లో

## మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం

- సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనం
- తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 ఒక పండుగ రోజు
- సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఆగస్టు28(నమస్తే ఉదయం): దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు సూచిం చారు. అందుకే ఇవాళ హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహిం చాల్సి వచ్చింది. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనం. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారు.

మిగతా.. 2లో

## సోషల్ మీడియాలో అభ్యంతరకర, జాతివ్యతిరేక పోస్టులు

**జీవితకాల శిక్ష విధించేలా కొత్త పాలసీ రూపొందించిన యూపి**

లక్నో,ఆగస్ట్28(నమస్తే ఉదయం): రాష్ట్రంలో సోషల్ మీడియా పాలసీలో భారీ మార్పులను యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ పాలసీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యుట్యూబ్‌తోసహా సోషల్ మీడియా వేదికలన్నిటికీ వర్తిస్తుంది. కొత్త పాలసీ ప్రకారం అభ్యంతరకర కంటెంట్‌ను పోస్టు చేస్తే కఠినమైన శిక్షలు ఉండడంతోపాటు ఇన్‌ఫ్లూయెన్సర్లకు భారీ



ప్రోత్సాహకాలు కూడా ఉంటాయి. జాతి వ్యతిరేక కంటెంట్‌ను పోస్టు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. గతంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్‌కు చెందిన 6ఇ, 66ఎఫ్ కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మూడేళ్ల నుంచి యావజ్జీవ కారాగార శిక్షను విధించే విధంగా కొత్త పాలసీని ప్రభుత్వం రూపొందించింది. రాష్ట్ర సమాచార శాఖ రూపొందించిన ఉత్తర్ ప్రదేశ్ డిజిటల్ మీడియా పాలసీ, 2024ను యుపి క్యాబినెట్ మంగళవారం ఆమోదించింది. కొత్త పాలసీ ప్రకారం అశ్లీల లేదా కించపరిచే విధంగా ఆన్‌లైన్‌లో కంటెంట్‌ను పోస్టు చేస్తే నేరపూరిత పరువునష్టం కేసులు నమోదవుతాయి. డిజిటల్ ప్లాట్‌ఫారాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వి ఫార్మ్ పేరిట డిటి జిటల్ ఏజెన్సీని సృష్టించనున్నది. డిజిటల్ ప్లాట్‌ఫారాలపై వచ్చే ప్రకటనలతో పాటు వీడియోలు, ట్వీట్లు, పోస్టులు, రీల్స్‌ను కూడా ఇది పర్యవేక్షిస్తుంది. వీటితోపాటు సోషల్ మీడియా ఎలాట్‌ఫారాల ఇన్‌ఫ్లూయెన్సర్లు, అకౌంట్ హోల్డర్లు, ఆపరేటర్లకు నిర్దిష్టమైన చెల్లింపుల పరిమితులను కొత్త పాలసీ విధించింది. ఎక్స్‌కు సంబంధించి గరిష్ఠంగా నెలకు రూ. 8 లక్షలు, ఫేస్‌బుక్‌కు రూ. 4లక్షలు, ఇన్‌స్టాగ్రామ్‌కు రూ. 3లక్షల చెల్లింపుల పరిమితిని ప్రభుత్వం విధించింది. యుట్యూబ్‌కు సంబంధించి వీడియోలకు నెలకు రూ. 8 లక్షలు, షార్ట్‌కు రూ.7 లక్షలు, పాడ్‌కాస్ట్‌లకు రూ.7 లక్షల చెల్లింపు పరిమితిని విధించింది. కొత్త డిజిల్ మీడియా పాలసీకి

మిగతా.. 2లో



**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు**

# ఊరట

**హైడ్రా నోటీసులపై వారం పాటు స్టే**

హైదరాబాద్,ఆగస్ట్28(నమస్తే ఉదయం): విద్యాసంస్థల కూల్చివేత విషయంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలకు భారీ ఊరట లభించింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులను కబ్జా చేసి విద్యాసంస్థలు నిర్మించారని ఫిర్యాదులు రావడంతో హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీంతో పల్లా హైకోర్టును ఆశ్రయిం చారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన కోర్టు, తదుపరి విచారణను శు క్రవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. అంతేగాక శుక్ర వారం విచారణ ముగిసే వరకు అనురాగ్, నీలిమ విద్యాసంస్థలను కూల్చవద్దని హైడ్రాకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే కొర్రెముల, నల్లచెరువు రికార్డులు సమర్పించాలని ప్రభుత్వానికి చెప్పింది. కాగా చెరువులు, కుంటలు పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ పరిధిలో చెరువు భూమి కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అందిన ఫిర్యాదులపై నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే బిఆర్ఎస్ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘట్‌కేసర్ మండలం వెంటాపూర్ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్లో ఉన్న భూమిని ఆక్రమించి అనురాగ్, నీలిమా విద్యాసంస్థలు నిర్మాణాలు జరిపారని

మిగతా.. 2లో

**బెంగాల్ తగలబడితే..**

## మీకూ నష్టమే

**అసోం తదితర రాష్ట్రాలను హెచ్చరించిన మమత**

**రేపిస్టులకు ఉరిశిక్ష బిల్లును తీసుకు వస్తామని ప్రకటన**

కోల్‌కతా,ఆగస్ట్28(నమస్తే ఉదయం): కోల్‌కతాలో 31 ఏళ్ల వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సర్కార్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సాక్ష్యాత్తు కలకత్తా హైకోర్టు

మిగతా.. 2లో




**పంట కొనుగోలు కేంద్రాలపై**

## సర్కారు నిర్లక్ష్యం

- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆగస్టు28(నమస్తే ఉదయం): ప్రభుత్వం తరుపున పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి,




సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ తీరును ఎండగడుతూ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించవచ్చున్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు

మిగతా.. 2లో

## జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

- రూ.2,361 కోట్లతో ఏర్పాటుచేయనున్న కేంద్ర ప్రభుత్వం
- హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా ఈ ప్రాజెక్టు
- దీంతో లక్షా 74వేల మందికి ఉపాధి కల్పన
- దేశవ్యాప్తంగా రూ.28,602 కోట్లతో 10 రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు CCEA ఆమోదం.
- హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ప్రధానమంత్రి మోదీ, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు ధన్యవాదాలు





2లో...

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు
# ఊరట

(మొదటి పేజీ తరువాయి)
హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విద్యాసంస్థలపై హైడ్రా నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి నోటీసులు అందాయి. దీనిపై తమ విద్యాసంస్థలు అన్ని అనుమతు లతోనే నిర్మించామని, ఆక్రమణల పేరుతో అధికారులు తమ ఆస్తుల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లో నిర్మాణాలపై ఏడు రోజుల వరకు స్టే విధించింది. సంబంధిత డాక్యుమెంట్లతో ఏడు రోజుల్లోగా తహసీల్దార్ ను కలసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది కోర్టు. వివరణ తర్వాత చట్టప్రకారం ముందుకు వెళ్లాలని తహసీల్దార్ ను ఆదేశించింది. ఈ ఏడు రోజుల వరకు తహసీల్దార్ కూల్చివేత సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని చెప్పింది. భూమిని సర్వే చేయకుండా గండిమైసమ్మ తహసీల్దార్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని వాదనలు వినిపించారు మర్రి రాజశేఖర్ రెడ్డి తరపు న్యాయవాదులు. అయితే విద్యార్థుల అకాడమిక్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల భవనాలు, నిర్మాణాలను కూల్చివేయడం లేదని, సెలవుల్లో మాత్రమే చర్యలు తీసుకుంటామని హైడ్రా చేసిన ప్రకటననూ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు న్యాయవాదులు. హైదరాబాద్ సిటీ శివార్లలోని దుండిగల్ లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఇంజినీరింగ్ కాలేజీలకు నోటీసులు ఇచ్చారు రెవెన్యూ అధికారులు. 2024, ఆగస్ట్ 28వ తేదీ ఈ మేరకు సమాచారం ఇచ్చారు అధికారులు. దుండిగల్ పరిధిలో ఉన్న చిన్నదామెర చెరువు ఈ÷ుఒ, బఫర్ జోన్ పరిధిలో ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీల నిర్మాణం జరిగిందని.. దీనికి సంబంధించి మీ వివరణ ఏంటీ అంటూ నోటీసుల ద్వారా అధికారులు ప్రశ్నించారు.
చిన్నదామెర చెరువునకు చెందిన 8 ఎకరాల 24 గుంటల భూమి ఆక్రమణకు గురైందని.. సర్వే నెంబర్లు 489, 485, 458, 484, 492, 489 భూముల్లో భవనాలు, షెడ్స్, వాహనాల పార్కింగ్ నిర్మాణాలు చేపట్టారని.. రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారంటూ నోటీసులు ఇచ్చారు రెవెన్యూ అధికారులు. 7 రోజుల్లో కాలేజీల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలని.. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు అధికారులు.

## వరంగల్‌లో గవర్నర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)
చేస్తానని గవర్నర్ వెల్లడించారు. అనంతరం సీతక్క మాట్లా డుతూ జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గవర్నర్ హామీ ఇవ్వడం చాలా అభినందనీయమని అన్నారు. గవర్నర్ పర్యటనకు సహకరించిన కలెక్టర్, పోలీసులు, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుగు ప్రయాణంలో



గవర్నర్ ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా విషపురుగు కాటుకు గురైన కానిస్టేబుల్‌ను పరా మర్శించారు. గవర్నర్ వెంట టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ఎస్పీ డాక్టర్ పి. శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

## మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం

(మొదటిపేజీ తరువాయి..)
పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారు. ప్రజా ప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకం. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిది. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదు.

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం ఒక లోటుగా కనిపించింది. మేధావుల సూచన మేరకే సచివా లయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదు. సచివాలయం లోపల తెలంగాణ తల్లివిగ్రహం ఏర్పాటు చేస్తామని మేం గతంలోనే ప్రకటించాం. కన్నతల్లిని తపించేలా, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి ఉండాలన్నది మా అభిమతం. విగ్రహం రూపొందించే బాధ్యతను జేఎన్ టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించాం. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్క రించుకోబోతున్నాం.
తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 ఒక పండుగ రోజు. వేలాది మందితో పెద్ద ఎత్తున విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం. ఇది అరుదైన అవకాశం. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నా.

## సోషల్ మీడియాలో అభ్యంతరకర, జాతివ్యతిరేక పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర మంత్రి అనిత్ రాజ్‌భర్ తెలిపారు. జాతి వ్యతిరేక కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలలో పోస్టు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. కొత్త పాలసీ నిరుద్యోగ సమస్యకు కూడా ఒక పరిష్కారాన్ని చూపిందని ఆయన చెప్పారు. నిరుద్యోగులకు ఇది మంచి అవకాశమని ఆయన తెలిపారు.

## దేశవ్యాప్తంగా
# పాస్‌పోర్టు సేవలు బంద్

**హైదరాబాద్, ఆగస్టు28(నమస్తే ఉదయం):**
దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు పాస్ పోర్ట్ సేవలు నిలిచిపోనున్నాయి. రేపు రాత్రి 8 గంటల నుంచి సెప్టెంబర్ 2 ఉదయం 6 గంటల వరకు పాస్ పోర్ట్ సర్వీసులు పనిచేయవని పాస్ పోర్ట్ సేవా సమితి పేర్కొంది. సాఫ్ట్వేర్ మెయిన్ టెనెన్స్ కోసం తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.ఆయా తేదీల్లో ఉన్న అపాయింట్మెంట్స్ ను ఇతర తేదీలకు సర్దుబాటు చేస్తామని తెలిపింది.

# జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

**జహీరాబాద్, (నమస్తే ఉదయం):**
తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం మరో మెగా ప్రాజెక్టును రాష్ట్రానికి కేటాయిం చింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

బుధవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేంద్ర కేబినెట్ భేటీలో.. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా.. రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్ ను ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.2,361 కోట్లతో ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తెలంగాణలోని జహీరాబాద్‌లో ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం స్పష్టంచేసింది. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతోపాటు కర్ణా టకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుంది.

హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, జరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరగనుంది. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించనుంది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ & ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (NICDIT) ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభం అవుతాయి.

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ..పూణే-మచిలీపట్నం జాతీయ రహదారికి (NH-65) 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి (SH-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి (SH-14) సమీపంలోనే ఉన్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. ఈ ప్రాంతం.. జహీరాబాద్ రైల్వేస్టేషన్‌కు 19 కిలో మీటర్లు, మెటల్‌కుంట రైల్వేస్టేషన్‌కు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడినుంచి హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 125 కిలోమీటర్ల దూరంలో.. ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ 600 కిలోమీటర్ల దూరంలో, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం పోర్టు 620 కిలోమీటర్ల దూరంలో ఉంది. కీలకమైన గ్యాస్ ట్యాప్ ఆఫ్ పాయింట్ (పెట్రోలియం ఉత్పత్తుల మైన్ పైప్‌లైన్) కూడా జహీరాబాద్-బీదర్ మధ్యలో.. ప్రతిపాదిత ప్రాజెక్టుకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. జహీరాబాద్‌లో నిర్మించనున్న ఈ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ మొదటి దశకు అవసరమైన 3,245 ఎకరాల స్థలానికి సంబంధించి.. 3,100 (దాదాపు 80%) భూమి రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉంది. రాష్ట్రానికి సంబంధించి.. షేర్ హోల్డర్స్ అగ్రిమెంట్ (SHA), స్టేట్ సపోర్ట్ అగ్రిమెంట్ (SSA) ఇప్పటికే పూర్తయ్యాయి.

ఈ ప్రాజెక్టు పూర్తయితే.. అటోమొబైల్, ఎలక్ట్రికల్ వస్తు వులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు, రవాణా తదితర రంగాలకు ఊతం అందనుంది. దీంతోపాటుగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా.. లక్షా 74వేల మందికి ఉపాధి లభించడంతోపాటుగా.. దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతులన్నీ అటవీ పర్యావరణ శాఖ నుంచి అందాయి. దేశవ్యాప్తంగా 6 ప్రధాన పారిశ్రామిక కారిడార్ల పరిధిలోని.. 10 రాష్ట్రాల్లో (ఉత్తరా ఖండ్, పంజాబ్, హరియాణా, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్ (ఓర్వకల్లు, కొప్పర్తి), తెలంగాణ (జహీరాబాద్), రాజస్థాన్) ఈ 12 ఇండస్ట్రియల్ సిటీలు రాను న్నాయి. అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్న సందర్భం లోనూ.. భారతదేశం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 776.68 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.65.3 లక్షల కోట్లు) ఎగుమతులు (వస్తువులు౦సేవలు) చేసింది. ఇదే ప్రయత్నంలో మరింతగా ముందుకెళ్తూ.. 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.170 లక్షల కోట్లు)ఎగుమతులు చేసే లక్ష్యంతోపాటుగా.. ఆత్మనిర్భర భారత్ నిర్మాణం దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

తెలంగాణలోని జహీరాబాద్‌కు ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు గానూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ కి.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా అలైన్‌మెంట్ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)
ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్య మంత్రి సూచించారు.దసాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వపరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు.

డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వే లకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా...? సక్సెస్‌రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదన లేనా... వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఓఆర్ఆర్ -ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్



వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరి శ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు... ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించ డానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠినచర్యలు తీసుకోవడానికి వెనుకాడనని ముఖ్య మంత్రి హెచ్చరించారు.

సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, పీసీసీఎఫ్ డొబ్రియల్, టీజీఐసీసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు కేంద్రాలపై సర్కారు నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారు.

### కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

మద్దతు ధరకు వ్యాపారులు పంటలు కొనుగోలు చేయని పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేది. దీంతో మార్కెట్ లో పోటీ ఏర్పడి వ్యాపారులు సైతం ఎక్కువగా చెల్లించి పంటలు కొను గోలు చేసేవారు.
కానీ ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వ ర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక పోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శిం చడం పెసర పంట రైతులకు శాపంగా మారింది. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. పంట మొత్తం అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులకు ఉపయోగంగా ఉంటుంది తప్ప రైతన్నలకు కాదన్న విషయాన్ని మీరు గుర్తించాలి.

రైతన్నను మరోసారి మోసం చేశారు
ఇప్పటికే రుణమాఫీ, రైతుబంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం... మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారు. రైతుల నెత్తిన మరోసారి టోపీ పెడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారింది.

### రైతు వ్యతిరేక విధానాలు వీడాలి

ఎన్నికలకు ముందు ఒక తీరుగా, అధికారంలోకి వచ్చాక మరొక తీరుగా వ్యవహరించడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.
ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## వేణుస్వామికి మహిళా కమిషన్
# నోటీసులు
### కమిషన్ తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,ఆగస్ట్28(నమస్తే ఉదయం):**
వేణు స్వామికి నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వేణు స్వామిపై మహిళా కమిషన్ కు ఓ ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో మహిళా కమిషన్ వేణుస్వామికి నోటీసులు జారీ చేయగా.. దానిని సవాల్ చేస్తూ ఆయన హైకోర్దును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు నాగచైతన్య శోభితలకు లేని సమస్య మీకెందుకంటూ ఫిలిం జర్నలిస్టులను ప్రశ్నించింది. మహిళా కమిషన్ నోటీసులు చెల్లవంటూ కోర్టు తీర్పు వెలువరించింది. కాగా.. సెలబ్రిటీ ఆస్ట్రాలజర్ గా పలువురు సినీ రాజకీయ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల గురించి జాతకాలు చెప్పి ఫేమస్ అయిన స్వామి మీద ఇటీవల ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. నాగచైతన్య, శోభిత ఎంగేజ్మెంట్ జరిగిన కొద్ది గంటల్లోనే వాళ్లు 2027 వరకే కలిసి ఉంటారని తర్వాత విడిపోతారని అంటూ వేణుస్వామి ఒక వీడియో రిలీజ్ చేశారు.ఈ కామెంట్ల మీద తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ తో పాటు దాని అనుబంధ సంస్థ తెలుగు ఫిలిం డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ స్టేట్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరేళ్ల శారదను కలిసి ఫిర్యాదు చేశాయి. గతంలో కూడా ఆయన సినిమా రిలీజ్ ల గురించి, రాజకీయ ఫలితాల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసి అపహాస్యం పాలైన బుద్ధి రాలేదని ఇప్పుడు నాగచైతన్య శోభిత వ్యక్తిగత వ్యవహారాలను రోడ్డుకి ఈడుస్తూ చేసిన వీడియో గురించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ అంశం మీద వేణు స్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. తనకు నోటీసులు ఇవ్వడాన్ని హైకోర్టులో వేణుస్వామి సవాల్ చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు.. ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# డీఎంకె ఎంపి జగద్రక్షకన్‌కు ఇడి షాక్

### ఫెమా ఉల్లంఘనలతో రూ.908 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ,ఆగస్ట్28(నమస్తే ఉదయం):** తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు ఎస్.జగద్రక్షకన్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. ఫారెన్ ఎక్స్ఛేంజ్ మేనేజిమెంట్ యాక్ట్ కేసులో ఆయనకు, ఆయన కుటుంబానికి రూ.908 కోట్ల జరిమానా విధించింది. ఫెమా చట్టంలోని సెక్షన్ 37ఏ కింద 2020 సెప్టెంబర్‌లో సీజ్ చేసిన రూ.89.19 కోట్ల మొత్తాన్ని కూడా జప్తు చేసినట్టు తెలిపింది. ఆగస్టు 26న వెల్లడించిన తీర్పు ప్రకారం ఈ జరిమానా విధించినట్టు ఈడీ తెలిపింది. జగద్రక్షకన్ (76) డీఎంకే టిక్కెట్‌పై అరక్కోణం నుంచి లోక్‌సభకు పోటీ చేసి గెలిచారు. చెన్నై బేస్ట్ అకార్డ్ గ్రూప్‌కు వ్యవస్థాపకుడుగా ఉన్నారు. ఆయనకు సొంతంగా భరత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఉంది. జగద్రక్షకన్, ఆయన కుటుంబ సభ్యులపై సంబంధిత కంపెనీపై ఫెమా ఉల్లంఘన కింద 2021 డిసెంబర్ 1న ఈడీ కేసు నమోదు చేసింది. ఫెమా నిబంధనలను ఉల్లంఘించి 2017లో సింగపూర్‌లోని ఒక షెల్ కంపెనీలో రూ.42 కోట్లు వారు పెట్టుబడి పెట్టినట్టు ఈడీ విచారణలో తేలింది.

## బెంగాల్ తగలబడితే..
# మీకూ నష్టమే

(మొదటి పేజీ తరువాయి)
ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే ప్రతిపక్ష పార్టీ బీజేపీ మమతా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. న్యాయం చేయాలని అక్కడి ప్రజలు చేస్తున్న ఆందోళనల్ని పోలీసులతో అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండటంపై బెంగాల్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇదిలా ఉంటే, తృణమూల్ విద్యార్థి విభాగం స్థాపించిన రోజుని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మమతా బెనర్జీ ప్రతిపక్షాలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌లో అశాంతి ఇతర రాష్ట్రాలకు కూడా తీవ్ర పరిణామాలు కలిగిస్తుందని హెచ్చరించారు. 'గుర్తుంచుకోండి బెంగాల్ తగలబడితే, అస్సాం,బీహార్,జార్ఖండ్, ఒడిశా, ఢిల్లీ కూడా తగలబడుతాయి' అని హెచ్చరించారు.

శాంతిభద్రతల రక్షణలో మమతా బెనర్జీ విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న తరుణంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య వ్యత్యాసాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. 'కొందరు ఇది బంగ్లాదేశ్ అని అనుకుంటున్నారు, దయచేసి గుర్తుంచుకోండి, నేను బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాను, వారు మనలాగే మాట్లాడతారు, మరియు వారి సంస్కృతి మనది వలె ఉంటుంది, కానీ బంగ్లాదేశ్ ఒక ప్రత్యేక దేశం, మరియు భారతదేశం ప్రత్యేక దేశం' అని ఆమె చెప్పింది. పశ్చిమబెంగాల్‌లో ప్రశాంతతను తాము కోరుకుంటున్నామని మమతా బెనర్జీ అన్నారు. అత్యాచారాలకు పాల్పడే వారికి ఉరిశిక్ష పడాల్సిందేనన్నారు. వచ్చే వారంలోనే అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి, రేపిస్టులకు మరణశిక్ష పడేలా 10 రోజుల్లో బిల్లును ఆమోదిస్తామని తెలిపారు. బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఆయన ఆమోదించకుంటే రాజ్‌భవన్ ఎదుట బైఠాయింపు చేపడతామని చెప్పారు. 'బిల్లు ఆమోదించాల్సిందే. ఈసారి గవర్నర్ జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేరు' అని మమత స్పష్టం చేశారు. 'టీఎంసీ ఈవెంట్‌ను ఆర్‌జీ కర్ డాక్టర్‌కు అంకితం చేస్తున్నాం. మేము న్యాయం కోరుకుంటున్నాం. కానీ బీజేపీ ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది. వాళ్లు న్యాయం కోరుకోవడం లేదు. వాళ్లు కేవలం బెంగాల్‌ను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. బంద్‌కు మేము మద్దతివ్వం. బీజేపీ ఎన్నడూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కనీసం మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేయలేదు. 'నబన్నా అభియాన్ ర్యాలీ' ఫోటోలు చూశా. పరిస్థితిని సమర్థవంతంగా అదుపు చేసిన పోలీసులకు నేను సెల్యూట్ చేస్తున్నాను' అని సీఎం అన్నారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార, హత్యా ఘటనతో ప్రమేయమున్న నిందితుడికి ఉరిశిక్ష పడాల్సిందేనని తాను పదేపదే చెబుతున్నట్టు తెలిపారు. కాగా, విద్యార్థుల నిరసన ర్యాలీపై పోలీసు చర్యకు నిరసనగా బీజేపీ 12 గంటల బంద్‌కు పిలుపునివ్వడంపై టీఎంసీ నేత, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. ఢిల్లీలో ఇంతకంటే పెద్ద నిరసన చేపడతామని బీజేపీని హెచ్చరించారు. ఉన్నావో, హత్రాస్, బద్లాపూర్ ఘటనలు జరిగినప్పుడు ఆ పార్టీ ఏమైందని అడిగారు. మహిళా భద్రత గురించి మాట్లాడే హక్కు వీరికెక్కడిదని నిలదీశారు.

బీజేపీ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. బీజేపీ నిరసనలతో రోడ్లపైకి వచ్చిందని, అత్యాచార వ్యతిరేక బిల్లు తీసుకురమ్మని అమిత్‌షా, జేపీ నడ్డాను అడిగే దమ్ము వారికి ఉందా అని ప్రశ్నించారు. బీజేపీ అలాంటిదేదీ కోరుకోదని, ఎందుకంటే ఎక్కువ మంది రేపిస్టులు, గూండాలు, దుండగులు అక్కడే కనపడతారని విమర్శలు గుప్పించారు.

# హైడ్రా విషయంలో అధికారుల మరో ముందడుగు

**త్వరలో అక్రమ కట్టడాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై కేసులు.**



**మొయినాబాద్ ఆగస్టు 28 (నమస్తే ఉదయం):** అక్రమ నిర్మాణ దారుల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న హైడ్రా అధికారులు ఇప్పటికే రాష్ట్రంలో సంచలనంగా మారింది అక్రమ నిర్మాణాలు కబ్జాలు చేస్తున్న వాళ్ళు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదంటూ ఇప్పటికే పలు హెచ్చరికలు జారీచేసిన విషయమే ఐతే రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల మద్దతు వ్యతిరేకత కొనసాగుతున్న నేపథ్యంలో హైడ్రా అధికారులు మరో ముందడుగు తో త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లు. ప్రత్యేక చట్టం కూడా కూడా తేనున్నట్లు తెలిపారు.అదే విధంగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కేసులు పెడతాం అని అన్నారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు

## రాష్ట్రీయ బాలశక్తి అవార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి

**మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే సుధారాణి**

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(నమస్తే ఉదయం):** 2024-2025 సంవత్సరానికి గాను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల అవార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వివిధ రంగాలలో సృజనాత్మకత, అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతిక, ఇతర రంగాలలో ప్రతిభ చూపిన బాల బాలికలకు బాలశక్తి పురస్కార అవార్డులను అందించనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుల కోసం ఈనెల 31వ తేదీలోగా ఆన్లైన్ https://awards.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి తెలియజేశారు.

## సిన్సియర్‌గా లవ్ చేసి మోసపోవొద్దు.. నన్ను మోసం చేశారు

**సెల్ఫీ వీడియో తీసుకుని యువకుడి బలవన్మరణం**



**అలంపూర్,ఆగస్టు28(నమస్తే ఉదయం):** నేను ఎనిమిదేళ్లుగా ఓ అమ్మాయిని సిన్సియర్‌గా లవ్ చేశాను. అమ్మాయి వాళ్ల నాన్న పోలీస్ అవ్వడంతో నా ప్రేమను తొక్కేశారు. అందుకే నేను ఆత్మహత్య చేసుకుంటున్నా' అంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జుక్కల్ స్టేజి వద్ద నివాసం ఉండే ఓ యువకుడు వీడియో విడుదల చేసి కర్నూలు పట్టణంలో ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. జుక్కల్ స్టేజి వద్ద చంద్రకళ అనే మహిళ తన కుమారుడు తెలుగు అశోక్ (25)తో కలిసి నివాసం ఉంటుంది. అయితే, గత ఎనిమిదేళ్లుగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ఓ ఉద్యోగి కూతురితో ప్రేమలో పడ్డాడు. 'అమ్మాయిని సిన్సియర్‌గా లవ్ చేశాను.. సీఐ సహకారంతో నా ప్రేమను తొక్కేశారు. అందుకే నేను చచ్చిపోతున్నా.. నాలా ఎవరూ ప్రేమించి మోసపోకండి.. ఐ లవ్ యూ.. ఐ లవ్ ఇండియా అంటూ వీడియో విడుదల చేశాడు. అనంతరం అశోక్ మంగళవారం కర్నూలుకు వెళ్లి లాడ్జిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం సమాచారం అందడంతో మృతుడి తల్లి, బంధువులు మిత్రులు హుటాహుటిన కర్నూలు తరలి వెళ్లారు. ఈ మేరకు కర్నూలు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించించారు.

## శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు


**శంషాబాద్,28ఆగస్టు(నమస్తే ఉదయం):** ఎమ్మెల్సీ కవితను అక్రమంగా ఢిల్లీ లిక్కర్ కేసులో ఇరికించి ఐదునారా నెలలుగా రౌహుస్ జైలులో ఉంచిన సిబిఐ,ఈడిలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చివాట్లు పెటి బెయిల్ మంజూరు చేయడంతో డిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయనికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితను మాజీ మంత్రులు,ఎమ్మెల్సీలు,ఎంపీటీసీలు,జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు,



నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆమె పార్టీ శ్రేణులకు అభివాదం చేసి తన సోదరుడు కల్వకుంట్ల తారక రామారావుతో కలసి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఎర్రవల్లి ఫార్మ్ హౌస్ కు బయలుదేరి వెళ్లిపోవడం జరిగింది.

## లచ్చిరాం సేవలు మరువలేనివి: శ్రీనివాస్ రెడ్డి

**దేవరకొండ, ఆగస్టు28(నమస్తే ఉదయం):** జిహెచ్ఎంసి, పురపాలక శాఖలో ఇంజనీర్ గా పనిచేసిన లచ్చిరాం నాయక్ సేవలు మరువలేని మని అడిషనల్ కమిషనర్ ఎస్ శ్రీనివాస రెడ్డి కొనియాడారు. బుధవారం స్వర్గీయ లచ్చిరాం నాయక్ స్వగ్రామమైన నల్గొండ జిల్లా అనుముల(హాలియా) మండలం వీర్లగడ్డ తాండ లో ఆయన ప్రముఖ కాంట్రాక్టర్ గుమ్మకొండ యాదవ రెడ్డి, లచ్చిరాం మిత్రులు, అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి లచ్చిరాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కు గ్రామంలో జన్మించిన లచ్చి రామ్ నాయక్ ఉన్నత విద్యను అభ్యసించి మున్సిపల్ శాఖలో ఇంజనీర్ గా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఉన్నత ఉద్యోగానికి చేరుకుని ఎన్నో సేవలు చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. లచ్చి రామ్ నాయక్ తన స్వగ్రామం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.



# భారీగా గంజాయి,హషిష్ ఆయిల్ పట్టివేత

**రాజేంద్రనగర్,ఆగస్టు 28(నమస్తే ఉదయం):** అత్తాపూర్ మొగల్ కానాలా,ధూల్‌పేట్ ప్రాంతంలో రూ.46 లక్షల విలువ చేసే హషీష్ ఆయిల్, గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయిట్ కమిషనర్ ఖురేషి తెలిపారు.

ఎక్సైజ్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఏపీలోని కడపకు చెందిన సాధిక్ వలీ,రంపచోడ వరానికి చెందిన హరికుమార్, సత్యనారాయణ అనే ముగ్గురు హైదారాబాద్‌కు 4.2 కిలోల హషీష్ అయిల్‌ను సరఫరా చేస్తుండగా ఉండగా మొగల్‌కా నాలా వద్ద పట్టుకున్నామని పేర్కొన్నారు.

వారిని విచారిస్తున్న క్రమంలో రాజమండ్రిలో మరింతగా గంజాయి ఉన్నట్లు ఇచ్చిన సమాచారం మేరకు ప్రత్యేకంగా ఓ బృందాన్ని పంపించి అక్కడి నుంచి 70.15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. హషిష్,గంజాయి విలువ రూ.46 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## అమరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు:సిపిఎం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు28(నమస్తే ఉదయం):** నాడు అమరులు చిందించిన రక్తంతో విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను నాటి పాలకులు స్వస్తి పలికారని వారి స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ ప్రయివేటికరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన పోరాట వీరులకు ఘనంగా నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ప్రజలపై మోపుతున్న అదనపు భారాలను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల ఉద్యమించారని అన్నారు ప్రభుత్వము ప్రజలకు అండగా నిలబడిన సిపిఎం నాయకులపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిందని ఉద్యమాన్ని అణచివేయడానికి అన్ని రకాల నిర్బంధాలను ప్రయోగించిం దన్నారు అయినా సిపిఎం నాయకత్వంలో ప్రజలు ముందుకు వెళ్ళగా నాటి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించ కుండా 2000 ఆగస్టు 28న సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన ప్రదర్శనను భగ్నం చేస్తూ పోలీసులు కాల్పులు జరిపారన్నారు.

ఈ పోలీస్ కాల్పుల్లో సిపిఎం నాయకులు బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి మరణించారని అన్నారు వారి అమరత్వంతో ప్రభుత్వం దిగివచ్చి పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించిందన్నారు నాటి పోరాటం వల్ల తర్వాత 15 సంవత్సరాల వరకు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా విద్యుత్ ఛార్జిలు పెంచలేదన్నారు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంక్ విధానాలకు తలొగ్గి విద్యుత్‌ను పూర్తిగా ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు చివరికి వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించే స్థాయికి దిగజారారన్నారు విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల వ్యవసాయ పారిశ్రామిక రంగాలు పూర్తిగా వెనకబడతాయని దీనివల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం ఏర్పడి ఆహార సంక్షోభం ఏర్పడుతుందన్నారు ప్రజలపై వెచ్చించే విద్యా వైద్యం విద్యుత్ లను ప్రజల ఉత్పాదకతను పెంచే కోణంలో కాకుండా ప్రభుత్వాలు ఆదాయ కోణంలో చూడడం వల్ల వారిపై భారాలు మోపుతున్నారు అన్నారు నాటి అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాటాలు చేయాలన్నారు సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదని రాష్ట్రాల అధీనంలో ఉన్న అంశాల పైన కూడా కేంద్రం చట్టాలు చేయడం సరికాదని విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉంచాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ కార్మికులు మజ్జిగ ఆంజనేయులు ఎల్లప్ప వెంకట రాజా రామాంజనేయులు గజేంద్ర విష్ణు నరేష్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు



## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్ సిటీ బ్యూరో,ఆగస్టు28(నమస్తే ఉదయం):** గణేష్ ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబీ వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లో నగరంలోని అన్ని జోన్‌లకు చెందిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు నిర్వహించుకొని ఆ కమిటీలతో సమావేశం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, హైదరాబాద్ కమ్ చైర్మన్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ పి P. విశ్వ ప్రసాద్, హైదరాబాద్ సిటీ డీసీపీ ఎస్ చైతన్య కుమార్, సిటీ కమ్ వైస్ చైర్మన్, సెంట్రల్ పీస్ &%వెల్ఫేర్ కమిటీ డీసీపీ సౌత్ జోన్ స్నేహ మెహ్రా, సిటీ కమ్ కో-ఆర్డినేటర్ హైదరాబాద్ సిటీ శ్రీకిషన్ శర్మ, సెంట్రల్ పీస్ & వెల్ఫేర్ కమిటీ అన్ని జోన్‌ల ప్రధాన కార్యదర్శి హఫీజ్ ముజఫర్ హుస్సేన్, పోషకుడు, ఇతర ఆఫీస్ బేరర్లు, శాంతి కమిటీ సభ్యులు 350 మంది, 70 మంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జన్వాడ ఫాంహౌస్ ఖాళీ.. హైడ్రాకు లైన్ క్లియర్?

**శంకర్ పల్లి,ఆగస్టు 28(నమస్తే ఉదయం):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌ను ఖాళీచేశారు. శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామంలోని ఫాంహౌస్ బుల్కాపూర్ నాలాను ఆక్రమించి నిర్మించినట్లు పెద్దఎత్తున ఆరోపణలున్న విషయం తెలిసిందే. అందుకనే జన్వాడ ఫాంహౌస్‌ను ఏ రోజైనా హైడ్రా కూల్చేయచ్చనే ప్రచారం అందరికీ తెలిసిందే.దానికితోడు హైడ్రా కూడా ఫాంహౌస్ యాజమాని ప్రదీప్ రెడ్డికి నోటీసులిచ్చింది. దాంతో ఫాంహౌస్ కూల్చివేత తప్పదని అర్ధమైన ప్రదీప్ కోర్టులో కేసు వేశారు.అయితే కోర్టు నుండి ప్రదీప్‌కు ఎలాంటి ఉపశమనం లభించలేదు.దాంతో ఏరోజైనా ఫాంహౌస్ ను హైడ్రా కూల్చేస్తుంది ప్రదీప్ తో పాటు కేటీఆర్‌కు కూడా అర్ధమైపోయింది.అందుకనే కేటీఆర్ ఫాంహౌస్ ను ఖాళీచేసినట్లు సమాచారం.ఫాంహౌస్ ప్రదీప్‌ది అయితే కేటీఆర్‌కు ఏమి సంబంధం ? ఏమి సంబంధం అంటే ఫాం హౌస్ ప్రదీప్‌దే అయినా ఉంటున్నది మాత్రం కేటీఆరే.పదేళ్ళుగా ఈ ఫాం హౌస్ కేటీఆర్ ఆధీనంలోనే ఉంది. మంత్రులు,కాంగ్రెస్ నేతలేమో జన్వాడ ఫాంహౌస్ కేటీఆర్‌దే అని పదేపదే చెబుతున్నారు. అయితే కేటీఆర్ మాత్రం ప్రదీప్ ఫాంహౌస్ ను తాను లీజుకు తీసుకుని ఉంటున్నట్లు ప్రకటించారు.కేటీఆర్ ప్రకటనను ఎవరూ నమ్మటంలేదు.సరే ఫాంహౌస్ అసలు ఓనర్ ఎవరైనా ఇపుడు హైడ్రా కూల్చేస్తుందన్న విషయం అర్ధమైపోయింది. మంగళవారం సాయత్రం ఇరిగేషన్,రెవిన్యు శాఖల ఇంజనీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు ఫాంహౌస్‌లోకి వెళ్ళి మొత్తం కొలిచారు.ఇక్కడ విషయం ఏమిటంటే బుల్కాపూర్ నాలాను ఆక్రమించి ఫాంహౌస్‌ను నిర్మించినట్లు స్పష్టంగా బయటపడింది.ఫాంహౌస్ కాంపౌడ్ వాల్‌తో పాటు ప్రధాన గేటును బుల్కాపూర్ నాలాను ఆక్రమించి కట్టేసినట్లు 2020లో ఇరిగేషన్ అధికారుల తనిఖీ లోనే బయటపడింది. అయితే అందులో ఉంటున్నది కేటీఆర్ కావటంతో దానిపైన యాక్షన్ తీసుకునే ధైర్యం ఎవరికీ లేక పోయింది. సర్వే నెంబర్లు,301,302,309,311,313లో దాదాపు 27 ఎకరాల్లో ఫాంహౌస్‌ను నిర్మించుకున్నారు.



ఫాంహౌస్ మొత్తం నిర్మాణాల్లో నాలాలో 2.24 ఎకరాలు,11 గుంటలను ఫాంహౌస్ ఆక్రమించినట్లు బయటపడినట్లు సమాచారం.ఫాంహౌస్ తూర్పుభాగంలోని నాలాలో,బఫర్ జోన్లో కొంతభాగం ఆక్రమణలకు గురైనట్లు తాజా సర్వేలో కూడా బయటపడింది.ఫాంహౌస్‌లోని ఆక్రమణలను బుధవారం కూడా వివిధ శాఖల ఉన్నతాధికారులు మరోసారి పరిశీలించే అవకాశం ఉంది.తాజా పరిణామాలతో ఫాంహౌస్ కూల్చి వేస్తారన్న విషయం కేటీఆర్ కు అర్ధమైనట్లుంది. అందుకనే ఎప్పుడైతే ఫాంహౌస్ వివాదం మొదలైందో వెంటనే ఖాళీ చేసేసినట్లు తెలుస్తోంది. కూల్చివేతను అడ్డుకోవాలని కోర్టులో కేసు వేస్తే దానికి కూడా సానుకూలత కనబడలేదు. దాంతో ఇక లాభంలేదని అర్ధమైపోయినట్లుంది. అందుకనే పదేళ్ళుగా ఉంటున్న ఫాంహౌస్ ను వేరేదారిలేక ఖాళీ చేసేశారు. ఫాంహౌస్ లోని ఖరీదైన ఫర్నీచర్ తదితరాలను తండ్రి కేసీఆర్ ఫాంహౌస్ కు తరలించినట్లు పార్టీవర్గాల సమాచారం.ఎంతో మక్కువతో కేటీఆర్ తన టేస్టుకు తగ్గట్లుగా ఫాంహౌస్ ను తీర్చిదిద్దుకున్నారు.అలాంటిది తప్పనిస్థితిలో ఫాంహౌస్ ను వదిలేయాల్సి రావటం బాధాకరమనే చెప్పాలి.మంత్రుల వాదన ఏమిటంటే ఫాంహౌస్ ప్రదీప్ రెడ్డిదే అయినా బుల్కాపూర్ నాలాను ఆక్రమించి నిర్మించిన ఫాంహౌస్ లో కేటీఆర్ ఎలాగున్నారు ? అని.కేటీఆర్ కూడా ఫాంహౌస్ తనది కాదని అంటున్నారే కాని అక్రమనిర్మాణం కాదని ఎక్కడా చెప్పటంలేదు.ఎలాగూ ఫాంహౌస్ ను కేటీఆర్ ఖాళీ చేసేశారు కాబట్టి హైడ్రా మొత్తం ఫాంహౌస్ ను కూల్చేయటానికి మార్గం సుగమమైంది.ఏ నిముషంలో అయినా పొక్లైన్లు,క్రేన్లు ఫాంహౌస్ లోకి ఎంటరయ్యే అవకాశముందని మంగళవారం రాత్రినుండే బాగా ప్రచారం జరుగుతోంది.మరి హైడ్రా ఎప్పుడు యాక్షన్లోకి దిగుతుందో చూడాలి.

## పి పి టి సి టి-1, స్టాఫ్ నర్స్-1 పోస్ట్‌కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

### మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వినోద్ కుమార్

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(నమస్తే ఉదయం):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో టీ- ఎస్ఏసిఎస్ భాగంలో పిపిటిసిటి–1, స్టాఫ్ నర్సు–1 పోస్టు కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం వినోద్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. పిపిటిసిటి పోస్ట్ కు సంబంధించి సైకాలజీ/సోషల్ వర్క్ / సోషియాలజీ/ఆంత్రోపాలజీ/హ్యూమన్ డెవలప్మెంట్/ నర్సింగ్ గ్రాడ్యుయేట్ డిగ్రీ హోల్డర్, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం కింద కౌన్సిలింగ్ విద్యలో ఒక సంవత్సరం అర్హత, జాతీయ ఎయిడ్స్, ఎస్ టి డి కంట్రోల్ ప్రోగ్రాం (ఎన్ఏసిపి) సౌకర్యం కింద పనిచేసిన అనుభవం లేదా కమ్యూనిటీ సెట్టింగ్స్ అనుభవం ఉండి, 21 నుండి 45 సంవత్సరాల వయసుగల వారు అర్హులని తెలిపారు. స్టాఫ్ నర్స్ పోస్ట్ కు జి ఎన్ ఎమ్ లేదా బిఎస్సి నర్సింగ్ తోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం గలవారై , 21 నుంచి 45 సంవత్సరముల వయసు గలవారు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వారి యొక్క రెస్యూమ్స్ ను పత్రిక ప్రకటన నుంచి ఒక వారంలోపు మెడికల్ సూపరింటెండెంట్ కు కార్యాలయ పనివేళలో ఉదయం10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు.

## సైబర్ సిటీ విద్యుత్ నూతన ఎస్ ఈ టి చంద్రశేఖర్‌ను కలిసిన అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్

**మెహదీపట్నం, ఆగస్టు28(నమస్తే ఉదయం):** సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ నూతన ఎస్ ఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన టి చంద్రశేఖర్ ను అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు



సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ నూతన ఎస్.ఈ. చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అకౌంట్స్ ఆఫీసర్లు

తెలియజేశారు. బుధవారం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ ఎస్ ఈ కార్యాలయంలో ఎస్ ఏ ఓ ఎం పి రవికుమార్ ఆధ్వర్యంలో అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ మురళి గౌడ్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ ఏం శ్రీనివాస్ రెడ్డి , విద్యుత్ అకౌంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సైబర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు మాణిక్ రావు ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, సభ్యులు మౌనిక లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఆగస్టు 28(నమస్తే ఉదయం):** ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి అని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయంలో నెరెడ్ మేట్ డివిజన్ పరిధిలోని మని ఎనక్లేవ్, ఓంశ్రీ అపార్ట్మెంట్స్ సభ్యులను తనతో తీసుకెళ్లి డిప్యూటీ కమిషనర్ రాజు




కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రోడ్ల దుస్థితి, శానిటేషన్ , ఎలక్ట్రికల్ ఇతర సమస్యల పై అధికారులతో సమావేశంలో కాలనీవాసుల తన దృష్టికి తీసుకువచ్చిన అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించాలని, సమయాన్ని నిర్దేశించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల అధికారిక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజు, డి ఈ మహేష్, ఏ డి ఈ ముత్తయ్య, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ ఇంజనీర్ వెంకటేష్, హార్టికల్చర్ డి ఈ మహేష్,టౌన్ ప్లానింగ్ తుల్జా సింగ్, అసిస్టెంట్ ఇంజనీర్ సృజన, నాయకులు ఉపేందర్ రెడ్డి, జీ.కే. రాము యాదవ్, హనుమంత రావు , మధు సుధన్ రెడ్డి, జే.కే సాయి గౌడ్ తదితరులున్నారు.

## ప్రతి బస్తీలో, కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

### - డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్

**రాజేంద్రనగర్, ఆగస్టు27(నమస్తే ఉదయం):** ప్రతి బస్తీలో... కాలనీలో దోమల నివారణ కు నిత్యం ఫాగింగ్ చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ ఎంటమాలజీ విభాగం సిబ్బందికి సూచించారు. బుధవారం సాయంత్రం ఎంటమాలజీ విభాగం సిబ్బందితో పాటు ఆయన ఏ ఈ ఉదయ్‌తో సమావేశమైనారు. ప్రతి కాలనీలో దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చేయాలన్నారు.




ఎంటమాలజీ విభాగం సిబ్బందితో డిప్యూటి కమిషనర్ కె.రవి కుమార్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఉదయ్‌లు

### చైతన్య డిమ్ టూబీ యూచైతన్యనివర్సిటీలో

## ఘనంగా ఓరియంటేషన్ డే

### ముఖ్య అతిథిగా డాక్టర్ సి.హెచ్.వి.పురుషోత్తంరెడ్డి

**మొయినాబాద్,ఆగస్టు(నమస్తే ఉదయం):** విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఓరియంటేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కులపతి పురుషోత్తంరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ నాణ్యమైన విద్య అభ్యసించడానికి విద్యార్థులలో క్రమ శిక్షణ తోడైతేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని పేర్కొన్నారు. భారతీయ, సంస్కృతి



సాంప్రదాయాలను మరువకుండా గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు కళాశాలలో అందిస్తున్న ఉత్తమ బోధనను క్రమశిక్షణతో అలవర్చుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఎంచుకున్న లక్ష్యాన్ని గోల్ చేస్తు ముందుకు సాగినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఉన్నత విద్యలో ప్రస్తుత సమాజంలో పోటీ తత్వం ఎంతో పేరిగిందని ఆయన తెలియజేశారు. విద్యార్థులు పోటీతత్వానికి ధీటుగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు.

ఇంజనీరింగ్ విద్య నాలుగు సంవత్సరాల పాటు సాగుతుందని ఈ నాలుగు సంవత్సరాలు కష్టం అనకుండా ఇష్టంతో విద్యను అభ్యసిస్తు ఏ రోజుకు ఆరోజు పరిశోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, ఉపకులపతి ప్రొఫెసర్ గుర్రపు దామోదర్, చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, ఓఎస్డ్ డాక్టర్ వీరవెంకటయ్య, డీన్ ప్రొఫెసర్ జి.శంకర్‌ంగం, ప్రొఫెసర్ కవిత, ఆర్. కృష్ణఫర్, సైన్స్ ప్రొఫెసర్ సుందర్రామ్, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శివరాంపల్లి పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే

## పిల్లర్ నెంబర్ 274 బస్టాప్ ఏర్పాటుకై వినతి

**రాజేంద్ర నగర్,ఆగస్టు28(నమస్తే ఉదయం):** శివరాంపల్లి పివీ ఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274 వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని శివరాం పల్లి ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం రాజేంద్ర నగర్ ఆర్ టి సి డిపో మేనేజర్ బద్రీనాథ్ కు వినతి పత్రం సమర్పించారు. శివరాంపల్లి పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274 బస్సు షెల్టర్ ప్రయాణికులు రోడ్డు నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇదే ప్రాంతంలో యూ టర్న్ కూడా ఉండటం తో పాటు వేగంగా వచ్చే వాహనాలతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందో నని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతం లో ఇక్కడ బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగిందని వివరించారు. నిత్యం విద్యార్థులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగస్తులు ఇతర



ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటరన్నారు. బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు వర్షాలకు తడుస్తూ, ఎండలో ఇబ్బంది పడుతున్నారన్నారు.

ఈ సందర్భంగా డిపో మేనేజర్ సాను కూలంగా స్పందిస్తూ ఈ బస్సు షెల్టర్ ఏర్పాటు జిహెచ్ఎంసిలో పరిధిలో ఉంటుందన్నారు. మేము మీరిచ్చిన నీతి పత్రాన్ని ఆసరాగా చేసుకుని జిహెచ్ఎంసి అధికారులకు సైతం బస్సు సెంటర్ ఏర్పాటుకు లేక రాస్తామని తెలిపారు. అందుకోసం జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటేష్, ఉపాధ్యక్షులు డి. ఆంజనేయులు, కార్యదర్శి పి.ప్రకాష్ రెడ్డి, శ్రీధర్,సాంస్కృతిక కార్యదర్శి సిద్ధం శ్రీనివాస్, సభ్యులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



సైబర్ సిటీ విద్యుత్ ఎస్.ఈ. చంద్రశేఖర్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏ డిఈ, ఏఈలు



సెంట్రల్ సర్కిల్ విద్యుత్ ఎస్ ఈ వెంకన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏ డి ఈ సాయినాథ్



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

## సైబర్ సిటీ, సెంట్రల్, రాజేంద్రనగర్ సర్కిల్ నూతన విద్యుత్ ఎస్ఈలను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

**హైదరాబాద్,ఆగస్టు28(నమస్తే ఉదయం):** విద్యుత్ సైబర్ సిటీ, సెంట్రల్ సర్కిల్, రాజేంద్రనగర్ సర్కిల్ నూతన విద్యుత్ ఎస్ ఈ లు గా పదవి బాధ్యతలు స్వీకరించిన టీ చంద్రశేఖర్, సెంట్రల్ సర్కిల్ ఎస్ ఇ పి వెంకన్న, రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ ఈ డి శ్రీరామ్ మోహన్ లనును ఇబ్రహీంబాద్ విద్యుత్ డివిజన్ సి ఎస్ సి ఎ డి సాయినాథ్, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రవీణ్, ప్రదీప్, హాము నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వేసవిలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

### - ఎస్ ఈ డి శ్రీరామ్మోహన్

**శంషాబాద్, ఆగస్టు 28(నమస్తే ఉదయం):** రాబోయే వేసవిలో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ నూతన ఎస్ ఈ డి శ్రీరామ్ మోహన్ అన్నారు. బుధవారం నూతన ఎస్ ఈ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శంషాబాద్‌లో అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టి జి ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో అవసర మైన మేరకు విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరయ్యాయని వాటిని రాబోయే వేసవి నాటికి క్షేత్రస్థాయిలో పూర్తిచేసి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించటానికి అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేయాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులతో విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, ప్రభుత్వం అర్హులైన వినియోగదారుడుకి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా అందజేస్తుందన్నారు. సకాలంలో విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించి సంస్థ అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్నారు.




## కాంట్రాక్ట్ అధ్యాపకులకు తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు28(నమస్తే ఉదయం):** యూనివర్సిటీ లల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీజీ సెంటర్ గద్వాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు ఈ రోజు డా.బి. ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా యూనివర్సిటీ లో పనిచేస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ అధ్యాపకులు పట్టించుకోవడం లేదన్నారు, తెలంగాణ వచ్చిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్ , డిగ్రీ , పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసి యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించారని వాపోయారు. ఇప్పుడున్న ప్రభుత్వం మా సమస్యను గుర్తించి వెంటనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పెస్కేల్తో కూడిన ఉద్యోగ భద్రతను కల్పించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి విద్యార్థులు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ అన్ని అర్హతలు ఉండి చక్కగా బోధిస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడం అనేది న్యాయమైన డిమాండ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ, పీజీ సెంటర్ గద్వాల కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డా కొప్పుల మహేందర్, డా. గోపీనాథ్ రాథోడ్, వంగూరి గణేష్, మహమ్మద్ రఫీ, రంగారెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733